# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 056 ఆదివారం 06-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## జామి ప్రసాదరావుకు నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

స్వదేశ్ సంస్థాన్ ఇండియా అయోధ్య వారి ఆధ్వర్యంలో శనివారం, 5 సెప్టెంబర్ 2026న నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డును సింగరేణి కాలరీస్ (ఎయిడెడ్) ఉన్నత పాఠశాల,కళ్యాణిఖనిలో సీనియర్ హిందీ పండితులుగా సేవలందిస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావు అందుకున్నారు.విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల మందమర్రి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంచిర్యాల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేసి జామి ప్రసాదరావును అభినందించారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు ఈ పురస్కారం మరింత గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## కుడా చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణికి శుభాకాంక్షలు తెలిపిన కడియం శ్రీహరి..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హన్మకొండలోని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో శనివారం కుడా చైర్మన్ గా గుండు సుధారాణి ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి అధికా రికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుండు సుధారాణి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ మరింత ప్రగతిపథంలో పయనించే విధంగా, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన మరియు పట్టణాభివృద్ధి పనులు వేగవంతం చేసే దిశగా కృషి చేయాలని కూడా చైర్మన్ గుండు సుధారాణికి సూచిం చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని



రాజేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ అలీ, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ నిధుల విడుదల, జీవో 97ను రద్దు చేయాలని ఓరుగల్లు విద్యార్థుల పోరుబాట




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాంగ్రెస్ 1000 పాలన సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో భారీ ర్యాలీ తీశారు హనుమకొండ లోని ఏకశిలా పార్కు ( ప్రొఫెసర్ జయశంకర్ సర్ స్మృతి వనం ) వద్ద నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు శనివారం రోజున నిరసన - ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ విద్య విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో 97 వెంటనే రద్దు చేయాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేశారు. వేలాది మంది విద్యార్థులు ర్యాలీ లో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## జిల్లా స్థాయి అవార్డు అందుకున్న కుండే కిరణ్

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

హన్మకొండ జిల్లా లో గురుపూజోత్సవము లో భాగంగా 2026-27 సంవత్సర సంబందించి శనివారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం జరిగింది. దీనికి గాను ఐనవోలు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- పంతిని లో వ్యాయామఉపాధ్యాయులుగా పని చేస్తున్న కుండె కిరణ్ గారికి వారు విద్యార్థుల భవిష్యత్తు కొరకు వారు చేస్తున్న కృషికి గాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక కావడం జరిగింది. వీరికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజపై గారి చేతులు మీదుగా పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. వీరిని గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్. ఎంపులి ఆనందం, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు కోల




రవి, గుడికందుల సమ్మయ్య నిర్మల మేడం జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహ రాములు తదితరులు అభినందనలు తెలిపారు

## నిఖిల్ భారత్ కాన్వెంట్ హై స్కూల్‌లో ఘనంగా టీచర్స్ డే



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షిహౌమెట్‌పల్లి టౌన్

మెట్‌పల్లిలో నిఖిల్ భారత్ కాన్వెంట్ హై స్కూల్ లో టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ వి బి మహర్షి మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని గురువుల త్యాగాలను స్మరిస్తూ, వారికి పంపే ప్రత్యేక శుభాకాంక్షలు సందేశాలు ఇవే అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి బి మహర్షి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ అనిత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మచ్చ కుమార్ సేవలను కొనియాడిన మిత్ర పరపతి సంఘం సభ్యులు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలో గల రంగసాయిపేట లోని మచ్చ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం పదవ రోజున సంతాప సభ నిర్వహించడం జరిగింది ఈ సంతాప సభలో రంగసాయిపేట మిత్ర పరపతి సంఘం, జనతా పరపతి సంఘం కమిటీ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప సభలో పలువురు మచ్చ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలలో జనతా పరపతి సంఘం శాశ్వత సభ్యులు కమిటీ సభ్యులు హాజరయ్యారు. మరియు మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగిరి కుమార స్వామి ప్రధాన కార్యదర్శి ఎలుగు సాంభేశం శాశ్వత సభ్యులు బక్కి వీర సాయి ప్రసాద్ బక్కి శ్రీధర్ బక్కి నాగేంద్ర కుమార్ దామరకొండ నిరంజన్ రావుల నవీన్ నంద రమేష్ జక్కం




దామోదర్ కంచ మల్లయ్య మండల చిరంజీవి గూడూరు తిరుపతి రెడ్డి మండల నర్సింహా రాములు చాపల నాగరాజు శ్రీరామ ట్రాలీ యూనియన్ కమిటీ సభ్యులు జై హనుమాన్ కమిటీ సభ్యులు వినాయక పర్వస్ సంఘం కమిటీ సభ్యులు సంతాప సభలో పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకం

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారంసుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, విద్యార్థులచే వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలోఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఏ ఉద్యోగికి దక్కని గౌరవం కేవలం ఉపాధ్యాయునికే దక్కుతుందన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయుడు క్రమశిక్షణ, కష్టపడి, చదవడం, మంచి విలువలను నేర్పడం, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని ఉపాధ్యాయులు, విద్యాబోధన చేస్తారని అన్నారు.. గురువుల సేవలను గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజున ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ప్రదర్శించడంలో ముందుండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెం పెంపొందించేలా పలు కార్యక్రమాలను నిర్వహించగా, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి అధ్యంతం ఆనంద ఉత్సవాల మధ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థుల ప్రసంగాలు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు అధ్యంతం ఆసక్తిగా సాగాయి, ఉపాధ్యాయులకు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మాంటిసోరి హై స్కూల్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. యం.పద్మశ్రీ జడ్పీ ఎస్ ఎస్ గర్ల్స్ హెడ్ మిస్ట్రెస్,ఎండి నీలోఫర్ మండల పరిషత్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్, పోలు సుజాత మాంటిసోరి హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ వారిని శాలువాతో సత్కరించి, మెమోటోలు అందజేసి మిఠాయిలతో నోరు తీపి చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొతుకు సుదర్శన్, పోలు శ్రీనివాస్,అధ్యక్షులు పెండ్యాల గౌతమ్ చారి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ. ఈ ప్రోగ్రాం ను నిర్వహించిన లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5, న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఆరోజు సెలవుదినం కాదు. ఉత్సవం జరుపు కొనవలసిన దినం. పాఠశాలలు యధావిధిగా జరిగి, ఉత్సవాలు జరుపు కుంటాయి. ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిలలో పురస్కారాలు, గౌరవ సత్కారాలు జరుగుతాయి. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబరు 5వ తేదీన జరుపుకుంటారు. మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞాన వంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5,వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటమ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లయన్ ఎండి జాకీర్, ట్రెజరర్ లయన్ బుర్ర ఆంజనేయులు, లయన్ డైరెక్టర్ కొక్కుల మధు, లయన్ తాటికొండ లూథర్, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో బిఆర్‌ఎస్ పార్టీ నిరసన ర్యాలీ..

### అసమర్థ పాలనపై పోరు బాట చేస్తామన్న ఎమ్మెల్యే మాధవరం

ఎమ్. లక్ష్మీ ప్రత్యక్ష సాక్షి, (కూకట్‌పల్లి)

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మూసాపేట్ డివిజన్‌లో ఇందిరాగాంధీ విగ్రహం నుండి జనతా నగర్ చిత్తారమ్మ గుడి వరకు నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ హాజరై, నిరసనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారంటీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను నేడు ఆ పార్టీ పూర్తిగా వంచించిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేకపోయిందని. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత వంటి పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కూడా ఈ ప్రభుత్వం నిలిపివేసి, ప్రజలపై అదనపు భారం మోపుతోంది.కళ్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర పన్నిందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు




గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి, లేనిపక్షంలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుంది అని ఆయన హెచ్చరించారు. ఈ అసమర్థ పాలనలో నివాస గృహాలను 22-ఏ నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను పీడిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ అరోరా, డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాస హై స్కూల్ లో విద్యార్థులే ఉపాధ్యాయులు ఐన వేళ

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

జాతీయ స్థాయిఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక 43 వ డివిజన్ గణేష్ నగర్లోని అభ్యాస హైస్కూల్ లో శనివారం పాఠశాల డైరెక్టర్ శ్రీ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు వెలుగుతున్న కొవ్వొత్తి లాంటివారని సమాజానికి కావలసిన ప్రతి వ్యక్తిని మంచి మనసుతో తీర్చి దిద్ద గలవారేఉపాధ్యాయులు అని అన్నారు. చీకటి సమ్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనదని దానిని విద్యార్థు లకు మంచి నైతిక విలువ లను అందించి నప్పుడే ఆ వృత్తికి విలువ అని అన్నారు ఈ కార్యక్రమంలో టీచర్స్ గా యాక్ట్ చేసిన విద్యార్థులను ఉపాధ్యాయ



బృందం అభినందించారు. ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులచే డైరెక్టర్ మీర్జా అఖిల్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని పలువురు వాకర్స్ పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు మాదరబోయిన రాజేంద్రప్రసాద్, గడ్డం శ్రీనివాస్, దర్శనాల రామచంద్రం, వెంకటపతి, వేల్పుల సాగర్ లతో పాటు అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ లను శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన విద్యా సేవలు, ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఎన్నో తరాలను తీర్చిదిద్దిన రిటైర్డ్ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం అభినందనీయమన్నారు.

ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ద్వారా సమాజం వారి పట్ల తన కృతజ్ఞతను చాటుకుంటుందని పేర్కొన్నారు. అలాగే క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తూ సుల్తానాబాద్ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్న అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ ను సన్మానించడం ద్వారా యువతలో క్రీడల పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తే యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లోనూ తమ వంతు బాధ్యతగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తు చేసుకోవడంతో పాటు భావితరాలకు స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి, కామని శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అమిరి శెట్టి రాజలింగం, కార్యవర్గ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాగు నోట్ బుక్స్ బూట్ల పంపిణీ..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారంహౌ600 మంది విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాగు నోట్ బుక్స్ నోట్ ఫైల్ బూట్లు బూట్లను పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్‌హౌహౌజువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య హాజరై వారి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రభుత్వ పాఠశాల కళాశాల జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం నిధులు అధికంగా కేటాయిస్తుందని అదేవిధంగా ఇక్కడ ప్రధానోపాధ్యాయులు చెప్పిన సమస్యలు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారలో పరిష్కరిస్తారని అలాగే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో మంచి భవిష్యత్తు ఉంటుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందనిహౌహౌఅన్నారు మున్సిపల్ చైర్మన్ మహిళారపు లింబాద్రి మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు కొన్ని సమస్యలు తెలిపారని వాటిని మున్సిపల్ తరుపున త్వరలో సమస్యలు



పరిష్కరిస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య మాట్లాడుతూ కోరుట్లనియోజకవర్గంలో జువ్వాడి నర్సింగారావు కృష్ణారావు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తున్నారని 365 రోజులు ఒకరు లేకపోతే ఇంకొకరు గ్రామ పర్యటన చేస్తున్నారని ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో జరుగుతున్న నూతన నిర్మాణ పనులను పరిశీలించారు అనంతరంవారిని అధ్యాపకులుఘనంగా శాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ మైలారపు రాంబాబు కౌన్సిలర్స్ నునుగొండ నరేష్‌హౌహౌగుడికందుల అజయ్ పందిరి రమేష్ కాజా అజీముద్దీన్ ముఖీం పిప్పర రాజేష్ జెట్టి లక్ష్మణ్‌హౌహౌతదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మల్హర్ అధ్యక్షుడిగా ఇందారపు సిద్దు మాదిగ



మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ ) మల్హర్ మండల నూతన అధ్యక్షుడిగా ఇందారపు సిద్దు మాదిగ ఎన్నికయ్యారు. ఈనెల ఒకటిన జరిగిన కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఇంచార్జి మేడిపల్లి శ్యామ్ మాదిగ, అంబాల చంద్రమొగిలి మాదిగ, మండల ఇంచార్జి కేసరపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో ఇందారపు సిద్దు మాదిగను మల్హర్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఇందారపు సిద్దు మాదిగకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, మాదిగల హక్కుల సాధన కోసం సమిష్టిగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఏఐటీయూసీని తరిమికొట్టకపోతే సింగరేణికి మనుగడ ఉండదు..

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

సింగరేణి మైన్స్ గేట్ల నుంచి కాంగ్రెస్, ఏఐటీయూసీ నాయకులను తరిమికొట్టకపోతే సింగరేణికి మనుగడ ఉండదని, అన్యాయాలు, అక్రమాలే జరుగుతాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ 420 హామీల 6 గ్యారంటీ లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులైనా సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం రామగిరి మండలం లద్నాపూర్ లోని ఓసిపి 2 మైన్ పై టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజులు అని చెప్పి వేయి రోజులైనా కాంగ్రెస పార్టీ వాళ్లకు ఉలుకు లేదు పలుకు లేదన్నారు. దేశానికి వెలుగులు ఇచ్చే సింగరేణి కార్మికులను అప్రమత్తం చేయాలని కేటీఆర్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తన నిజస్వరూపాన్ని మార్చుకోదని ఊసరవెల్లిలా ఏ విధంగా అవకాశం వస్తే ఆ విధంగా మలుచుకుంటుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరిని అసహించుకుంటున్నా చాలా గొప్పగా చేస్తున్నాం.. మేమే చాలా గొప్ప అని చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మెడికల్ అన్‌ఫిట్‌కు 50మంది వెళ్తే అందులో ముగ్గురు అన్‌పిట్ అయి 43మంది ఫిట్ అవుతున్నారని, ఇదేక్కడి న్యాయమని నెత్తి నోరు కొట్టుకున్నా కాంగ్రెస్ పార్టీ, ఏఐటీయూసీ వాళ్లు గేట్ల వద్దే ఆపుతున్నారని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, 15ఏండ్ల కిందట బావుల కాడికి కాంగ్రెస్సోళ్లు వస్తే తరిమి కొట్టిండ్లని, మళ్లీ తరిమి కొడితేనే కార్మికులకు న్యాయం జరుగుతుంద న్నారు. ఇప్పటికే అనేక మంది సింగరేణి అధికారులు కాంగ్రెస్ కండువాలు కప్పు కుని పని చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాబోతుందని, కార్మికులను ఇబ్బంది పెట్టే అధికారులను వదిలిపెట్టమని రిటైర్డ్ అయినా పనిస్మెంట్ తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఆంజనేయస్వామికి ఇత్తడి తొడుగు ఆభరణం అందజేత..

## సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి దంపతులను అభినందించిన గ్రామస్తులు

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం ఆంజనేయస్వామి రూపంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఇత్తడి తొడుగు ఆభరణాన్ని , నాగేంద్ర స్వామి నాగే పడిగే ఆభరణాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి తిరుపతి సహకారంతో ఈ ఆభరణాలు చేయించడం జరిగింది. స్వామివారికి ప్రత్యేక అలంకరణలో భాగంగా రూపొందించిన ఈ ఇత్తడి తొడుగు ఆభరణలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ ఆభరణాలను గుడికి అందజేశారు, ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి, స్వామివారి



ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి దంపతులను గ్రామస్తులు అభినందించారు.

# కారేగాంలో వేగంగా సాగుతున్న ఎస్.ఐ.ఆర్ హియరింగ్ ప్రక్రియ



యాదవరావు ప్రత్యక్ష సాక్షి

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కరేగాం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతున్న బీఎల్‌ఓలు, ఓటర్లకు అవగాహన స్పెషల్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ శనివారం రోజున వేగంగా కొనసాగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా గ్రామంలో 252 మందికి నోటీసులు ఇచ్చారు గ్రామ సర్పంచ్ నరహరి సునీల్,పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఉదయం నుంచే బూత్ లెవల్ అధికారులు ఓటర్ల వివరాలను సరిచూస్తున్నారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదు, చనిపోయిన వారి పేర్లు తొలగింపు, డబుల్ ఎంట్రీలు, అడ్రస్ మారిన వారి వివరాలను ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదు చేస్తున్నారు ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటును సరిచూసుకోవాలి. ఆధార్, ఓటర్ కార్డుతో లింక్ చేసుకోవాలి. ఎవరికైనా తప్పులు ఉంటే వెంటనే తమ బీఎల్‌ఓను సంప్రదించాలి అని సూచించారు గ్రామంలో దాదాపు 95 శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి కోసం కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ అధికారులు కొరవ భూషణ్, వారిస్ హుస్సేన్, గ్రామ సర్పంచ్ నరహరి సునీల్, పంచాయతీ సెక్రటరీ క్యా కప్ప, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, కారోబార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి వాణి విద్యానికేతన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మల్హర్ , ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచెర్లలోని శ్రీ సాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ (టీచర్స్ డే) వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ, తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. గురువుల బాధ్యతలను, సమాజంలో వారికున్న విశిష్ట స్థానాన్ని స్వయంగా తెలుసుకునేలా నిర్వహించిన ఈ కార్యక్రమం



అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ 138 జయంతిని జరుపుకున్న మంథని మండల బిఆర్ఎస్ పార్టీ..



టి. సత్యనారాయణ గౌడు ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని శనివారం బాలికల ఉన్నత పాఠశాల ముందు గల సర్వేపల్లి రాధా కిషన్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి ఉపాధ్యాయ వృత్తిలో ఎనలేని సేవలు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ 138 జయంతిని భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఉపాధ్యాయ వృత్తికే కాక తాను అలంకరించిన రాష్ట్రపతి పదవికి వన్నెతెచ్చారని కొనియాడారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్. మాజీ వైస్ ఎంపీపీ . గట్టయ్య. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ మాజీ ఎంపీటీసీలు. మంథని లక్ష్మణ్. మిరియాల ప్రసాదరావు. కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్. మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్ కే యాకూబ్. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు మంథని విజయకుమార్. శేఖర్. పుప్పాల తిరుపతి. బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా వార్డు ప్రజలకు మొక్కల పంపిణీ..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్ పల్లి పట్టణంలోని టీచర్స్ డే పురస్కరించుకొని వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగాహౌశనివారం హౌ18 వ వార్డులో గల స్కూల్లో మొక్కలు నాటి 18 వ వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీహౌహౌకార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం మరియు పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు మరియు మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ గౌడ్ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి సిహెచ్ మీనాహౌహౌగారు ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వయంగా మొక్కలను నాటి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ గౌరవ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును శనివారం ఎం.ఎల్.సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.సికి ఆలయ అధి కారులు హరినాథ్, అర్చ కులు ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనం తరం ఆలయంలోకి ప్రవే శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో ప్రధా నార్ధకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యశీలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వ హించి అమ్మవారి శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి తదితరులున్నారు.



# శివాలయంలో ప్రత్యేక పూజలు..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ శివాలయంలో శ్రావణమాసం చివరి శనివారంను పురస్కరించుకొని చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అర్చకులు వల్లకొండ మఠం రమేష్ ల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# మట్టి తింటున్నాడు.. ప్రమాదమా?



మా బాబుకు మూడేండ్లు. యాక్టివ్‌గా ఉంటాడు. అల్లరి ఎక్కువే! బాగా చీదర కూడా చేస్తుంటాడు. మట్టి తింటున్నాడు. పైగా కింద పడిన పదార్థాలు కూడా తింటుంటాడు. భోజనం చేయడు. ఇప్పటికీ పాలు తాగుతాడు. ఎంత ప్రయత్నించినా పాలు మానడం లేదు. రోజుకు ఆరుసార్లు బాటిల్ పాలు తాగుతాడు! అన్నిటికన్నా ముఖ్యంగా మట్టి తినడం ఏదైనా ప్రమాదమా? సలహా ఇవ్వగలరు?

మీ అబ్బాయికి మూడేండ్లు అని చెబుతున్నారు. ఇంకా పాలు తాగు తున్నాడనిఅంటున్నారు. బిడ్డకు మొదటిఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. తర్వాతి ఆరు నెలలు క్రమంగా తల్లిపాలు తగ్గిస్తూ ఘన పదార్థాలు ఇవ్వాలి. రెండేండ్ల వయసు వచ్చే దాకా పిల్లలకు తల్లిపాలు ఇవ్వొచ్చు. అదనంగా 250 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువగా పాలు ఇవ్వకూడదు. పాలు అధిక మోతాదులో తీసుకోవడం వల్ల బిడ్డకు ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తీసుకోడు. దీంతో బిడ్డ ఎదుగుదలకు అవసరమయ్యే విటమిన్లు, ఐరన్ లాంటి పోషకాలు లభ్యంకావు. బిడ్డకు పోషకాల నూన్యతఏర్పడుతుంది. మీబిడ్డ విషయం లో మట్టితినడం, కిందపడిన పదార్థాలు తినడం చేస్తున్నారని చెప్పారు. దీనిని పైకా అంటారు. 'ఐరన్ డెఫిషియెన్సీ– ఎనీమియా' ఉన్న పిల్లల్లో ఈ తరహా లక్షణాలు కనిపిస్తాయి. ఐరన్ లోపం వల్ల ఈ తరహా ప్రవర్తన కలుగుతుంది. మీ బిడ్డ విషయంలో ఎనీమియా ఉన్నదని నా అనుమానం. వెంటనే పీడియాట్రీషియన్‌ని సంప్రదించండి. అదేవిధంగా పాలు ఎక్కువగా తాగడం వల్ల మలబద్ధకం సమస్య కూడా తలెత్తుతుంది. మీరు మీ బిడ్డకు ఇచ్చే పాలు తక్షణం గణనీయంగా తగ్గించాల్సి ఉంటుంది. అంటే పాల పరిమాణం రోజుకు 250 మిల్లీలీటర్లకు మించకుండా చూసుకోండి. ఉదయం, సాయంత్రం చిన్నగ్లాసెడు చొప్పున పాలు ఇవ్వండి. దీంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు ఇవ్వండి. అన్నం, కూరగాయలు, పెరుగు, మాంసాహారులైతే మటన్, చికెన్, గుడ్డు తదితర పదార్థాలు తగిన మోతాదులో బిడ్డకు అందివ్వండి. ఐరన్ పెరగడానికి వైద్యులు సిరప్ కూడా ఇస్తారు. అంతేకాకుండా ఐరన్ సమృద్ధిగా లభించే కాయగూరలు తినాలి. మాంసాహారులైతే మటన్, లివర్ లాంటివి పిల్లలకు పెట్టాలి. అలాగే హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించండి. వైద్యుడి సలహా మేరకు ముందుకువెళ్లండి.

# ప్రొటీన్లు మోతాదు దాటొద్దు




మన శరీర నిర్మాణంలో, ఆరోగ్యంలో ప్రొటీన్లు కీలకపాత్ర పోషిస్తాయి. తగిన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవడం వల్ల%ా% కండరాల పెరుగుదల, వాటి మరమ్మతు, బరువు నిర్వహణ, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు సాఫీగా ఉండటం మొదలైన ప్రయోజనాలు ఎన్నో సమకూరుతాయి. ప్రొ టీన్ల లోపాన్ని సరిదిద్దుకోవడానికి మాంసం, సముద్ర ఆహారం, గుడ్లు, పాల ఉత్పత్తులు, బీన్స్, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, సోయా లాంటివి తీసుకోవాలని నిపుణులు సూచిస్తారు. కొంతమందికి మాత్రం ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది. కాబట్టి, ఇతర పోషకాల లాగే ప్రొటీన్లు కూడా మోతాదు మించకుండా తీసుకోవాలి. కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల్లో అయితే అధిక ప్రొటీన్లు కీడుచేస్తాయి. అధిక ప్రొటీన్లు ఉన్న ఆహార పదార్థాలు ఎవరికి సమస్యాత్మకమో తెలుసుకుందాం.

కిడ్నీ వ్యాధిగ్రస్తులు: వీరిలో ప్రొటీన్లు శరీరంలో కలిసిపోయే (ప్రాసెసింగ్) ప్రక్రియ కష్టంగా ఉంటుంది. కాబట్టి, అధికంగా ప్రొటీన్లు తీసుకుంటే కిడ్నీలపై మరింత భారం పడుతుంది. సమస్య ముదురుతుంది. అధిక యూరిక్ ఆమ్లం : అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారం, ప్రత్యేకించి రెడ్ మీట్, సముద్ర ఆహారం అధిక యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడేవారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతుంది. అధిక ప్రొటీన్లు శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయులను పెంచుతాయి. దీంతో శరీరంలో గౌట్ (కీళ్లనొప్పులు), కిడ్నీల్లో రాళ్లు లాంటి సమస్యలు తలెత్తే ముప్పు ఉంది.కిడ్నీ సమస్యలు ఉన్న మధుమేహ రోగులు: మధుమేహ రోగుల్లో రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడానికి ప్రొటీన్లు అధికంగా ఉన్న ఆహారం దోహదపడొచ్చు. కానీ, వారికి ఏదైనా కిడ్నీ వ్యాధిగాని, నెఫ్రోపతీగానీ ఉంటే మాత్రం అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలుహాని కలిగిస్తాయి. కాబట్టి, మీరేదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ప్రొటీన్లు ఎంత మోతాదులో తీసుకోవాలనే విషయం లో వైద్యుణ్ని గానీ, గుర్తింపు పొందిన పోషకాహార నిపుణుడిని (డైటీషియన్) గానీ సంప్రదించాలి. మీ ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలిని బట్టి వాళ్లుమీకు అనుకూలమైన ఆహారవిధానాన్ని సూచిస్తారు. ప్రొటీన్లు మంచివని ఇష్టం వచ్చినంత తీసుకోకూడదని గుర్తుంచుకోవాలి.

# ఆందోళన.. అనారోగ్యం!

కొందరిలో ఏ చిన్న వార్త విన్నా.. గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఛాతీలో బిగుసుకుపోయినట్లు అనిపిస్తుంది. ఈ సమస్య.. దీర్ఘకాలంలో గుండెపోటుకు దారితీస్తుంది. ముఖ్యంగా పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశల్లో ఉన్న మహిళల్లో.. దీర్ఘకాలిక ఒత్తిడి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి, హార్మోన్లు, గుండె ఆరోగ్యం.. మహిళల జీవితాలతో లోతుగా ముడిపడి ఉంటాయనీ, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దీర్ఘకాలికంగా ఒత్తిడికి గురికావడం వల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయి. ఈ ఒత్తిడి హార్మోన్ ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ ఉత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది. అధిక కార్టిసాల్.. రక్త నాళాలను బిగుతుగా చేస్తుంది. రక్తంలో చక్కెరను పెంచుతుంది. అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోవడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇక ఒత్తిడి, అధిక రక్తపోటు.. గుండె లయను దెబ్బతీస్తుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలో హార్మోన్ల మార్పులు.. మహిళలను ఈ ప్రమాదానికి ఎక్కువగా గురి చేస్తాయి. అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లతో నిండిన మహిళల శరీరం.. నిరంతర రక్తపోటు, గుండె దడను పెంచుతుంది. దీర్ఘకాలంలో గుండెపోటుకు దారితీస్తుంది. కాబట్టి, ప్రమాదం తీవ్రం కాకముందే స్పందించాలి. గుండెపోటు సంకేతాలను గుర్తించాలి. అయితే, మహిళల్లో వచ్చే గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటాయి. పురుషుల్లో ఎక్కువగా కనిపించే 'క్లాసిక్' ఛాతీ నొప్పి.. వీరిలో కనిపించకపోవచ్చు.



బదులుగా.. శ్వాస ఆడకపోవడం, తీవ్రమైన అలసట, వికారం, తల తిరగడం, దవడతోపాటు మెడ, వీపు పైభాగంలో అసౌకర్యంగా అనిపించడం, అజీర్ణం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను కొందరు గ్యాస్ట్రిక్ సమస్యలు, తల తిరగడం లాంటి మామూలు సమస్యలుగానే భావిస్తారు. అయితే, ఈ సమస్యలు నిరంతరంగా, అసాధారణంగా అనిపిస్తే గుండె ప్రమాదంలో ఉన్నట్టే! ఇక ఈ సమస్యలకు నిద్ర లేమి, అధిక బరువు కూడా తోడైతే.. తీవ్రత మరింత పెరుగుతుంది. కాబట్టి.. ఇలాంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. జీవనశైలిలో మార్పులతో సమస్యను చాలావరకూ తగ్గించుకోవచ్చు.

# నమ్మకమైన పండు నిమ్మ



ప్రకృతి ప్రసాదించిన ప్రతి పండూ రుచికరమైనదే. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే పండ్లను మన ఆహారంలో చేర్చుకోవడం తప్పనిసరి. అయితే, ఏదో ఒక్క పండు మాత్రమే మనకు అనేకమైన ప్రయోజనాలు చేకూరుస్తుందా? అంటే అవుననే చెప్పాలి. అమెరికాలోని విలియం పాటర్సన్ విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనంలో ఓ పండు అన్ని ఆరోగ్య ప్రయోజనాల్లో ముందువరుసలో నిలిచింది. పరిశోధకులు తమ అధ్యయనంలో భాగంగా వివిధ రకాల పండ్ల పోషక విలువలు, క్యాలరీలను విశ్లేషించి ఈ అభిప్రాయానికి వచ్చారు. ఈ అధ్యయనంలో విటమిన్లు, ఫైబర్, ఫ్లేవనాయిడ్స్ లాంటి శక్తిమంతమైన యాంటి ఆక్సిడెంట్లతో నిమ్మకాయలు మొదటి స్థానంలో నిలిచాయి. ఇతర ఏ పండుతో పోల్చి చూసినా నిమ్మ మనకు ఎక్కువ ప్రయోజనం కలిగిస్తుందట! వంద క్యాలరీల మొత్తాన్ని తీసుకుంటే 41 ఆహార ఎంపికల్లో నిమ్మకాయ 100 శాతం వరకు పోషక అవసరాలను సంతృప్తి పరుస్తుందని అధ్యయనంలో తేలింది. నిండుగా పోషకాలు కలిగి ఉండే నిమ్మ రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఐరన్ వంటబట్టేలా చేస్తుంది. అరుగుదలకు సహాయకారిగా ఉంటుంది. మన రోజువారీ ఆహారాల్లో నిమ్మరసం తాగుతుండటం తరచుగా జరుగుతుండేదే. దీంతోపాటు సలాడ్లు, భోజనం, సూప్‌లలో కూడా నిమ్మరసం చిలకరించుకుంటే మంచిది. లెమన్ టీ, నిమ్మకాయ ముక్కలు, ఇతర పండ్ల ముక్కలను నీళ్లతో కలిపి చేసే ఇన్ఫ్యూషన్స్, లెమన్ ఐస్ క్యూబ్స్ కూడా మంచి ఆహార ఎంపికలే. యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల గుండె సంబంధ వ్యాధులనూ నివారిస్తుంది. అంతేకాదు నిమ్మకే ప్రత్యేకమైన ఇంకో లక్షణం కూడా ఉంది. ఇది ఆమ్లత్వాన్ని కలిగి ఉంటుంది. కానీ, మన శరీరంలో క్షారతత్వానికి సంబంధించిన ఆల్కలైనైజింగ్ ప్రభావాన్ని చూపుతుంది. అలా శరీర పీహెచ్ స్థాయులను సమతూకంలో ఉంచుతుంది. అధ్యయనం ప్రకారం, నిమ్మకాయ మొత్తం శరీర జీవక్రియలను మెరుగుపరుస్తుంది. పేగుల ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది. నిమ్మలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తికి ఇదే కీలక పోషకం. పైగా నిమ్మలో ఉండే ఆమ్లం మన ఆరోగ్యానికి మిత్రుడిగా ఉంటుందే తప్ప శత్రువు కాదని పరిశోధకులు పేర్కొన్నారు. అలాగని ఎంత మంచిదైనా సరే పరగడు పునే నిమ్మరసం తాగకూడదు. ఇలా చేస్తే పండ్ల ఎనామెల్ దెబ్బతిం టుంది. పొట్ట సున్నితంగా ఉండేవారికి అసౌకర్యాన్ని కలగజేస్తుంది.

# మొక్కజొన్న పీచును పడేయకండి..



మొక్క జొన్నలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఒకప్పుడు ఇవి కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి సీజన్‌లోనూ అందుబాటులో ఉంటున్నాయి. మొక్కజొన్నలను చాలా మంది ఉడకబెట్టి లేదా కాల్చి తింటారు. ఎలా తిన్నా కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలను ఒలిచిన తరువాత కంకులను పడేస్తారు. కానీ వాటికి ఉండే పీచు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అమెరికా, చైనా సంప్రదాయ వైద్య విధానంలో మొక్కజొన్న పీచును కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలతోపాటు ఔషధ విలువలు కూడా ఉంటాయి. మొక్క జొన్న పీచు వల్ల మనకు కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఆర్థరైటిస్ నొప్పులకు..: మొక్కజొన్న పీచులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, స్టెరాల్స్, సాపోనిన్స్, అల్లన్‌టోయిన్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మొక్క జొన్న పీచులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పీచులో ఉండే మెగ్నీషియం వాపులను, నొప్పులను తగ్గిస్తుంది. అందువల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

డయాబెటిస్ తగ్గేందుకు..: మొక్కజొన్న పీచు వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. క్లోమ గ్రంథిలో డ్యామేజ్ అయిన బీటా కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉ ంటుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం తరచూ మొక్కజొన్న పీచును తీసుకోవడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తేల్చారు. అయితే పీచును నేరుగా తినలేరు కనుక దీన్ని నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. ఈ పీచు సహజసిద్ధమైన డైయురెటిక్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలో అదనంగా ఉన్న ద్రవాలను బయటకు పంపుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పీచు ఎంతో మేలు చేస్తుంది.

మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు..: మొక్కజొన్న పీచు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గిస్తుంది. మూత్రాశయం, జననావయవాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ చేరకుండా చూస్తుంది. మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉన్నవారు మొక్క జొన్న పీచు వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ కషాయం ఎంతగానో పనిచేస్తుంది.

కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు ఈ పీచును ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా మొక్కజొన్న పీచుతో అనేక లాభాలను పొందవచ్చు.

# శనీశ్వర అనుగ్రహం పొందాలి !



శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాం జనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం–అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండు డికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నా నని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందుకంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా వద్దనుకోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పాలతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమంతారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆ మాత్రలు.. అసలే వద్దు!



గర్భ నిరోధక మాత్రలు తీసుకొనే మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది. సింథటిక్ ఈస్ట్రోజన్, ఎథినిల్ ఈస్ట్రడియాల్, ప్రొజెస్టిరాన్ ఉండే ఈ మాత్రలు.. ఆడవాళ్ల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని సదరు సర్వే హెచ్చరించింది. మెదడుకు రక్త ప్రవాహం తగ్గడం వల్ల వచ్చే క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్‌తోపాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుందని చెబుతున్నది. 'యూరోపియన్ స్ట్రోక్ ఆర్గనైజేషన్'లో ఈ సర్వేకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 18 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ రావడానికి గల కారణాలపై యూరోపియన్ యూనియన్‌కు చెందిన పరిశోధకులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో 13 వేర్వేరు యూరోపియన్ దేశాల నుంచి క్రిప్టోజెనిక్ ఇస్కిమిక్ స్ట్రోక్ ఉన్న 608 మంది రోగులు పాల్గొన్నారు. వారి హెల్త్ ట్రాక్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అధ్యయనకారులు.. మిగతా వారితో పోలిస్తే గర్భ నిరోధక మాత్రలు వాడిన మహిళలకు క్రిప్టోజెనిక్ స్ట్రోక్ వచ్చే అవకాశం మూడురెట్లు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక గర్భధారణ నివారణకు మాత్రలు తీసుకోవడం కేవలం తాత్కాలిక పద్ధతి మాత్రమేననీ, అయినా కొందరు వీటిని తరచుగా తీసుకుంటున్నారని వారు వెల్లడించారు. ఫలితంగా మహిళల్లో అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని చెబుతున్నారు. ఈ మాత్రలు మహిళల శరీర పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తీసుకున్న తర్వాత కొందరిలో తీవ్రమైన ఒత్తిడి కనిపిస్తుంది. వికారం, తలనొప్పి లాంటి సమస్యలు వేధిస్తాయి. హార్మోన్లలో అసమానతలు ఏర్పడి.. రుతుక్రమంలోనూ మార్పులు వస్తాయి. అధిక రక్తస్రావం, ఎక్కువ రోజులపాటు రుతుస్రావం లాంటి సమస్యలు ఏర్పడుతాయి. ఇక వీటిని ఎక్కువగా తీసుకుంటే.. భవిష్యత్తులో పిల్లలు పుట్టే అవకాశం లేకుండాపోయే ప్రమాదం కూడా ఉందని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ మాత్రలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకున్న తర్వాతే.. వీటిని వాడాలని అంటున్నారు.

